
తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 29, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## సింగరేణిలో గుర్తింపు పత్రాన్ని అందుకున్న ఎఐటియుసి



2 లో..

### గ్యారంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

# పేదలకు అందించాలి

- దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి
- గ్రామ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




2 లో..

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించాలని కొత్తగూడెం శాశనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. చుంచుపల్లి మండలం, ఎన్ కే నగర్ బాదావత్ తండా గ్రామపంచాయతీలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.

## సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

- నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం
- కార్మికులు అప్పగించిన భాధ్యతను విస్మరించంబోం
- 5 షాఫ్టు మైన్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



2 లో..

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా స్పష్టం చేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..




3 లో..

### కెజిఎం ఏరియాలో ఐఎన్‌టియుసి గెలుపులో

# రజాక్‌దే కీలకపాత్ర

- పొంగులేటి ఆహ్వానం మేరకు కాంగ్రెస్‌లో చేరిక
- టిబిజికెఎస్‌కు చావు దెబ్బ కొట్టిన రజాక్
- జాతీయ సంఘాలకు నామమాత్రపు ఓట్లే...

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియాలో ఐఎన్‌టియుసి గెలుపు కోసం ఆ యూనియన్ నాయకులు ఎండి.రజాక్ చేసిన కృషిని కార్మికవర్గంతో పాటు ఆ యూనియన్ నాయకులు కూడా అభినందిస్తున్నారు.





2 లో..

# కెజిఎం ఏరియాలో ఐఎన్‌టియుసి గెలుపులో రజాక్‌దే కీలకపాత్ర



గత పదేళ్ళకాలంగా కార్మికరంగంలో ఎనలేని కృషి చేస్తూ కార్మికులకు అందుబాటులో ఉంటూ ఆ వర్గాన్ని ఆకట్టుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆహ్వానం మేరకు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలోనే టిబిజికెఎస్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులుగా ఉన్న ఎండి.రజాక్ తన అనుచరులతో రాత్రికి రాత్రే హైద్రాబాద్ వెళ్లి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విషయం పాఠకులకు విధితమే కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజు నుండి కొత్తగూడెం ఏరియాలో ఐఎన్‌టియుసి గెలుపు కోసం తన అనుచరులతో కలిసి ఎంతగానో కృషి చేశారు. ఐఎన్‌టియుసి గెలుపు కోసం రజాక్ చేసిన కృషి ఫలితంగా సంస్థ ప్రధాన గుర్తింపు సంఘంగా ఉన్న ఎఐటియుసికి కూడా చుక్కలు చూపించారు. ఏరియాలో మొత్తం 2326 ఓటర్లు ఉండగా 2207 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కార్మికులతో రజాక్‌కు ఉన్న అవినావభావ సంబంధాలతో పాటు వారికి అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఈ ఎన్నికల్లో 1129 మంది ఐఎన్‌టియుసికి ఓట్లు వేసి ఘన విజయం సాధించిపెట్టారు. ఈ ఎన్నికల్లో ఎఐటిసికి 826 ఓట్లు రాగా హెచ్‌ఎంఎస్‌కు 39, సిఐటియుకు 48, అలాగే టిబిజికెఎస్‌కు కేవలం 36 ఓట్లు మాత్రమే పోల్‌అయ్యాయి. అయితే రజాక్ ఐఎన్‌టియుసి గెలుపు కోసం కృషి చేయడంతో అప్పటి వరకు అదే యూనియన్‌లో కొనసాగిన ఆయనకున్న మంచితనంతో టిబిజికెఎస్ ఓటర్లు అందరు ఐఎన్‌టియుసికి ఓట్లు వేసి గెలిపించడంతో టిబిజికెఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అప్పటి వరకు టిబిజికెఎస్‌లో ఉన్న రజాక్‌పై ఆ యూనియన్ నాయకులు అవాకులు, చెవాకులు పేలటమే కాకుండా దుష్ప్రచారం చేసినప్పటికి ఆ నాయకుల మాటలు వినకుండా రజాక్‌ను దృష్టిలో పెట్టుకొని ఐఎన్‌టియుసికి ఓట్లు వేసి గెలిపించారు. టిబిజికెఎస్‌లో కొనసాగినన్ని రోజులు కార్మికవర్గానికి అందుబాటులో ఉంటూ ప్రతివిషయంలోనూ వారికి చేదోడు వాదోడుగా ఉండటమే రజాక్ ఐఎన్‌టియుసిలో చేరినప్పటికి కార్మికవర్గం కూడా ఆయనవైపే దారిపట్టారని చెప్పవచ్చు. సింగరేణిలో 11 ఏరియాలకు గాను 5 ఏరియాల్లో ఐఎన్‌టియుసి విజయం సాధించడంతో అన్ని ఏరియాల్లో కూడా రజాక్ చేసిన సేవలను కార్మికవర్గం మర్చిపోలేదని చెప్పవచ్చు. అంతేకాకుండా సింగరేణి సంస్థకు గుండెకాయగా ఉన్న కార్పోరేట్ ఏరియాలో కూడా ఐఎన్‌టియుసి గెలుపుకు రజాక్ చేసిన సేవలేనని పలువురు కార్మికులు వ్యాఖ్యనిస్తున్నారు. యూనియన్ ఏదైనా ఆ యూనియన్ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా యూనియన్లకు అతీతంగా కార్మికవర్గానికి అందుబాటులో ఉంటూ వారికి సేవలందిస్తూ మన్ననలను పొందుతున్నారు. రజాక్ ప్రభావమే కార్పోరేట్ ఏరియా విజయానికి కూడా దోహదపడిందని ఆ యూనియన్ నాయకులు కొందరు వ్యాఖ్యనించారు. రజాక్ అన్న అనే పిలుపు వినగానే నేనున్నానంటూ వారి వద్దకు వెళ్లి సమస్యలపై దృష్టి సారించడమే కాకుండా పరిష్కారం చేయడం వల్లనే కార్మికవర్గం ఆయనకు మద్దతుగా నిలిచారు. ఈ ఎన్నికల్లో ఐఎన్‌టియుసికి మినహా బరిలో నిలిచిన కార్మికసంఘాలన్నింటికి నామమాత్రపు ఓట్లు పడటంతో ఆయా సంఘాలు ఇప్పట్లో కొలుకునే పరిస్థితి లేదు. ఏదిఏమైనా... పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్‌లో చేరి ఐఎన్‌టియుసి గెలుపు కోసం కృషి చేసిన రజాక్‌ను ఏరియాలో కార్మికులు, ఉద్యోగులు అభినందనలతో ముంచేతుతున్నారు.

## గ్యారంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి



ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఆరు రోజులపాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యను చేపట్టాలని, ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేవిదంగా తగిన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో జెడ్పి సీఈవో విద్యాలత, ఎమ్మార్వో కృష్ణ, ఎంపివో సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో గుర్తింపు పత్రాన్ని అందుకున్న ఎఐటియుసి

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రతిష్టాత్మకంగా జరిగిన సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన డిప్యూటి సెంట్రల్ లేబర్ కమీషనర్ శ్రీనివాస్ గురువారం గుర్తింపు పత్రాన్ని అందచేశారు. యావత్ సింగరేణిలోని 11 ఏరియాలకు గాను 6 ఏరియాల్లో ఐఎన్‌టియుసి విజయం సాధించగా 5 ఏరియాల్లో ఎఐటియుసి విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి కంటే ఎఐటియుసికి 2007 ఓట్లు అధికంగా రావడంతో ఎఐటియుసి ప్రధాన గుర్తింపు సంఘంగా గాను, ఐఎన్‌టియుసిని ప్రాతినిధ్య సంఘంగా గుర్తించడం జరిగింది. 2017లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో గుర్తింపు పత్రాన్ని అప్పటికప్పుడే తీసుకునేందుకు నిరాకరించిన టిబిజికెఎస్ నాయకత్వం 6 నెలల అనంతరం తీసుకోవడం గమనార్హం. ఆర్‌ఎల్‌సి చేతుల మీదుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, బందెల నర్సయ్యలు గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు. అయితే ఈ సమయంలో సంస్థ డైరెక్టర్ 'పా' ఎన్.బలరాం హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, ఆర్‌జి–1, ఆర్‌జి–2లలో ఎఐటియుసి విజయం సాధించింది. అలాగే కొత్తగూడెం కార్పోరేట్‌ఏరియా, కొత్తగూడెం ఏరియా, ఇల్లందు, మణుగూరు, భూపాల్‌పల్లి, ఆర్‌జి–3 తదితర ఏరియాల్లో ఐఎన్‌టియుసి విజయం సాధించింది.



## అభయహస్తం పథకంతో పేదలకు న్యాయం జరుగుతుంది

**– వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –కాంగ్రెస్ ప్రభుత్వం 'అభయహస్తం' గ్యారంటీ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరించే బృహత్కర కార్యాన్ని చేపట్టిందని పేదలకు ఇబ్బంది లేకుండా అన్ని పథకాలకు ఒకే ఒక అప్లికేషన్ రూపొందించారని పినపాక వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి అన్నారు. గురువారం పినపాక మండలంలో వెంకట్రావుపేట, కిష్టాపురం, సీతారాంపురం, భూపాలపట్నం గ్రామపంచాయతీ ల వద్ద ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలకు ఆయన హాజరై మాట్లాడారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత అయిదు పథకాల వివరాలు ఈ ఫారంలో ఉన్నాయని ప్రతి పథకానికి వేర్వేరుగా దరఖాస్తు చేసుకోనవసరం లేకుండా ఏ పథకానికి అర్హులైనవారు ఆ పథకానికి అవసరమైన వివరాలు మాత్రమే దరఖాస్తు ఫారంలో నింపాల్సి ఉంటుందని అవగాహన కల్పించారు. అన్ని పథకాలకూ అర్హులైనా ఒకే దరఖాస్తులోని ఆయా వివరాలు నింపితే సరిపోతుందని దరఖాస్తు ఫారంతో పాటు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, దరఖాస్తుదారు ఫొటో ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు సైతం అప్లికేషన్ నింపడంలో సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామపంచాయతీలో ఎంపీడీవో చంద్రశేఖర్, భూపాలపట్నం గ్రామపంచాయతీలో తాసిల్దార్ వీర భద్ర ప్రసాద్, వెంకటరావుపేట గ్రామపంచాయతీలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, కిష్టాపురం గ్రామపంచాయతీలో అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు ఐకెపి సిబ్బంది , తదితర శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు

**–మండల విద్యాశాఖాధికారి పి కృష్ణయ్య**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్). విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గుండాల మండల విద్యాశాఖాధికారి పీ క్రిష్ణయ్య అన్నారు. ఎటువంటి అనుమతులు తీసుకోకుండా గురువారం పాఠశాలలకు గైర్హాజరైన చింతలపాడు, రోళ్లగడ్డ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు పెట్టుకోవద్దని ఉపాధ్యాయులకు సూచించారు.

## సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం



గురువారం వీకే.5 మెనులో జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి, కార్మికులు, సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత, గత సర్కారు సంఘాలను బుద్ధి చెప్పి సింగరేణి, కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, కార్మిక హక్కులను కాపాడతామని అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని అన్నారు. బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై వత్తిడి తెస్తామని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకరించాలని అందించాలని కోరారు. ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మికవర్గానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలుపొందడంపై సంబురాలు చేశారు. శేషగిరిభవన్ ఆవరణలో బాణాసంచా కాల్చి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, బందెల నర్సయ్య, జె గట్టయ్య, సియాద్రి నాగేశ్వర్ రావు, ఉమాయున్, కత్తెర రాములు, భూక్యా రమేష్, సందెబోయిన శ్రీనివాస్, మురాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఎగరేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని, ఆనాటి నుంచి దేశ సమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారని, దేశ సమగ్రతను కాపాడటంలో విదేశీ శక్తులకు వ్యతిరేకంగా ఇందిరాగాంధీ కొట్లాడారని కొనియాడారు. దేశ ప్రజల కోసం, దేశ అభ్యున్నతికి రాజీవ్ గాంధీఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల ముందు శక్తివంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు. సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని, ఆనాడు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టింది కూడ కాంగ్రెస్ అన్న విషయాన్ని గుర్తుచేశారు. దేశానికి పొంచి ఉన్న ముప్పు నుంచి కాపాడేందుకే రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర ప్రజల్లో విశేష స్పందన లభించిందన్నారు. దేశ సరిహద్దుల్లో ఆక్రమణలు జరుగుతున్నా ప్రశ్నించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రధాని మోదీ ఉన్నారని, పార్లమెంట్ లో బీజేపీ ఎంపి ద్వారా పాసులు పొందిన దుండగుల విధ్వంసంపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని స్థితిలో బీజేపీ ప్రభుత్వం ఉండటం ఉండటం దురదృష్టమన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేతిలో తెలంగాణ దివాళా తీసిందని అప్పులు చేసి గొప్పలు ప్రచారం చేసుకున్నారన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును స్ఫూర్తిగా తీసుకుని రాబోయే రోజుల్లో దేశ ప్రజలు కూడ కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఖాయమని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కన్వీనర్ బాలు భద్రరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాదావత్ మాన్సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాన్యా, అమృ వీరన్న, సుజాతనగర్ గ్రామ పంచాయితి వార్డు మెంబర్ గడ్డం లక్ష్మణరావు, యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే అబీద్, యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ తేజావత్ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు మెట్టేల సైదుబాబు, శ్రీకాంత్, రాచబంటి నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు రమణా రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి ని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గురువారం హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆయన్ని కలుసుకొని శాసనసభ్యులుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించి సంచలన విజయం నమోదు చేయడం, భారతదేశ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కి, కార్యకర్తల్లో, నాయకుల్లో, నూతన ఉత్తేజాన్ని నింపారని, వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున శుభాకాంక్షలు తెలిపినట్టు ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కొరకు జిల్లాలో పర్యటిస్తారని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రమైన బూర్గంపాడు బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. అందువల్లనే దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల హృదయాలలో చిరస్థాయిలో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, మందా నాగరాజు, బర్ల నాగమణి, గోనెల సతీష్, పూలపల్లి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

**-ప్రజాపాలన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుందని శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. మండల పరిధిలోని బాలరాజు గూడెం గ్రామంలో గురువారం మండల అభివృద్ధి అధికారి నాగేశ్వరావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ గడచిన తొమ్మిదేళ్లలో తెరాస ప్రభుత్వం చేయలేని ప్రజలకు ఉపయోగపడే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 90 రోజుల్లోనే అమలు చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ దిశలోనే నేడు ప్రారంభిస్తున్న ప్రజా పాలన తన మొట్టమొదటి ప్రభుత్వ ప్రారంభోత్సవ కార్యక్రమమని, ప్రజలందరికీ ఉపయోగపడే కార్యక్రమాలు ఉన్నాయని జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, గృహజ్యోతి, పేద మహిళలకు నెలకు రూ 2500 లు , మొదలు కార్యక్రమాలకు ప్రజలందరూ దరఖాస్తులు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. పథకాలకు చేసుకునే దరఖాస్తులు కూడా ప్రభుత్వ అధికారులు అందిస్తారని దరఖాస్తులు పూర్తి చేయటానికి కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. దరఖాస్తులు చేసుకున్న అనంతరం అధికారులు పర్యవేక్షణ నూటికి నూరు శాతం ఉండాలని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహమ్మద్ ముజాహిద్, జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, ఎంపీటీసీ నాయుడు శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, యువ నాయకులు కొయ్యల అచ్యుతరావు ,చామర్తి గోపాలకృష్ణ శాస్త్రి (గోపి శాస్త్రీ) మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, దమ్మపేట వార్డు సభ్యులు పగడాల రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్, సర్పంచ్ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకుడు కాసాని నాగప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్వహించాలి

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) - ప్రజా పాలన గ్రామసభలు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామసభలు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు జరుగుతుందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు. నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామసభలకు సకాలంలో అధికారులు చేరుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామానికి ఈ కార్యక్రమం సమాచారం ప్రజలందరికీ దరఖాస్తు చేసుకోవడానికి తెలియజేయాలని బాధ్యత గ్రామపంచాయతీ అధికారుల పైన ఉందని తెలిపారు.గ్రామసభలు గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ని ప్రాంతాల్లో ఏ వార్డులో పెడుతున్నారని అనేది ప్రజలకి ముందుగానే గ్రామపంచాయతీ అధికారులు తెలియజేయాలన్నారు. లేనియెడల అందరూ గ్రామపంచాయతీకే చేరుకొని వారి ప్రాంతం ఎక్కడ అనేది తెలియక ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు.



# ఘనంగా 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి,కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు..**





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని విద్యానగర్ కాలనీ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసారు. అనంతరం నాయకులూ మాట్లాడుతూ దేశ రాజకీయా చరిత్రలో ఎన్నో పార్టీలు ఆవిర్భవించిన కొన్ని సంవత్సరాల తర్వాత వాటి మనుగడ లేక అంతరించిపోయయ్యని కానీ నేటి వరకు కూడా కాంగ్రెస్ పార్టీ కోట్లాదిమంది ఆదరాభిమానాలు చురగొంటున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం కృషి చేస్తున్నదని, ప్రజలకు ఎటువంటి సమస్యలున్న ధైర్యంగా ముందు నిలబడి ప్రజల గొంతుకగా మాట్లాడే పార్టీ అని అన్నారు. .దేశంలో ఎన్నో ఆర్థిక ఒడిదుడుకలను, సంస్యాత్మకమైన సమస్యలను పరిష్కరించుకుంటూ దేశ చరిత్రలో ఒక గొప్ప రాజకీయ పార్టీగా అవితరించిందని, 50 సంవత్సరాల పాటు దేశాన్ని పరిపాలించిన ఘనత కాంగ్రెస్ కె దక్కుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, అళ్ల మురళి, చిన్ని, సుందర్లాల్ కోరి, శివ, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మణ అగర్వాల్, ముప్పారపు సోమిరెడ్డి, ఎండి రజాక్, ప్రభాకర్, భాస్కర్, విజయేందర్, కనకరాజు, గోరెమియా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా పట్టుబడినట్లయితే వారిపై కఠినమైన చర్యలు

**– సిఐ రవీందర్**




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలో నూతన సంవత్సర వేడుకలు సెలబ్రేషన్ చేసుకునే ప్రతి ఒక్కరు పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలని అశ్వాపురం సీఐ రవీందర్ గురువారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు తెలియజేశారు.మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపరాదని అదేవిధంగా 18 సంవత్సరాలు లోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తెలియజేశారు.మైనర్లు వద్ద ద్విచక్ర వాహనాలు చూసినట్లయితే అట్టి ద్విచక్ర వాహనాలను పోలీసు నిబంధన ప్రకారం పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుందని ఆపై భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని ద్విచక్ర వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా న్యూ ఇయర్ సెలబ్రేషన్ జరుపుకునే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో మాత్రమే కేక్ కటింగ్ చేసుకొని సెలబ్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.ఆకతాయిలు ఎవరైనా రోడ్లపై కేక్ కటింగ్ లు చేసి పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా బైక్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.అర్ధరాత్రి వరకు డీజే బాక్సులు పెట్టి విపరీతమైన సౌండ్ లతో శబ్దాలు చేసినట్లయితే వారిపై కేసులు పెట్టి డీజే బాక్సులు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

## మండలపరిధిలో ప్రారంభమైన గ్రామసభలు





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని గ్రామపంచాయతీలలో గ్రామసభలు గురువారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం 6 గ్యారంటీల అమలులో భాగంగా ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.దీనిలో భాగంగా మండలంలోని ఎన్ కే నగర్ (బాధావత్ తాండా) గ్రామపంచాయతీలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని అందరికీ చదివి వినిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్ , సీఐ, ఎస్ఐ, సర్పంచ్ బాధావత్ సుగుణ, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాధావత్ శాంతి , ఆర్డీవో కొత్తగూడెం శిరీష, మండల ప్రత్యేక అధికారిని బి సులోచన, తాసిల్దార్ పి.కృష్ణ, మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి భూమిక లబ్ధిదారులకు పూర్తి వివరాలను వివరించడం జరిగినది. కార్యక్రమానికి వచ్చిన మొత్తం అందరూ లబ్ధిదారులు ఇటి కార్యక్రమాన్ని వినియోగించుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరికీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐదు కౌంటర్లు, రెండు హెల్ప్ డెస్కులు, మెడికల్ క్యాంపు, వాటర్, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగినదని నిర్వాహకులు తెలిపారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా దరఖాసుదారులకు దరఖాస్తు ఫిలప్ చేయు క్రమంలో వచ్చే సందేహాలు అన్ని క్లియర్ చేసి వాళ్ళు దరఖాస్తులు ఫిలప్ చేసి కౌంటర్లలో ఇప్పిచ్చే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,బిల్ కలెక్టర్లు, గుమస్తాలు, స్థానిక గ్రామపంచాయతీ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని మొండికుంట లో స్థానిక ఎంపీటీసీ కమటం నరేష్ అధ్యక్షత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ" 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు కొండబత్తుల ఉపేందర్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయగా మరో సీనియర్ నాయకులు పాములు ,రామిరెడ్డి,మల్లారెడ్డిలు కేక్ కట్ చేశారు. ఈ నేపద్యంలో ఎంపిటిసి కమటం నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నేపథ్యం చేసిన అభివృద్ధి, పలు సంక్షేమ పథకాలును గుర్తు చేసారు. పార్టీ విధానాలు, పార్టీ లో పనిచేసే ప్రతి కార్యకర్తకు నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కనీ మధుసుధన్ రెడ్డి, సీనియర్ నాయకులు , కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## అభయ హస్తం 6 గ్యారెంటీ పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని కట్టుమల్లారం గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం 6 గ్యారెంటీ పథకాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు.అనంతరం ప్రజా పాలన వేదిక వద్దకు చేరుకొని మహాలక్ష్మి , రైతు భరోసా , ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి చేయూత పతకాల వివరాలను గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ కట్టుమల్లారం గ్రామపంచాయతీలోని ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ విషయములో ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు కానీ అధికారులు కానీ లంచాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**–ప్రజాపాలన ప్రారంభవేడుకలో ఎమ్మెల్యే జారె**



అశ్వారావుపేట సూర్య (మేజర్‌న్యూస్)–ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతీ ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టిందని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలో పర్యటించిన ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారంటీల అమలులో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభను లాంచనంగా ప్రారంభించారు. మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ సభలో పాల్గొన్న ఆయన గ్రామ ప్రజల నుండి పలు అంశాలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో చేసిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐదు గ్యారెంటీ ల సంబంధించి దరఖాస్తులు చేసుకోవాలని ఎటువంటి గాబరా పడవద్దని అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఇది ప్రజా ప్రభుత్వమని జారే పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో మలిదశ ఉద్యమకారుడు పాకిరం చెన్నారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పేరాయిగూడెంలో జరిగిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, స్పెషల్ ఆఫీసర్ మాధవి, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన గ్రామ సభల ను సందర్శించిన ఎంపీపీ ముత్తినేని సుజాత

అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రారంభించిన 6 గ్యారంటీ పథకాలకు ప్రజలనుండి ధరకాస్థులను స్వికరించే కార్యక్రమం గురువారం ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి రోజు ఆనందపురం, ఆమెర్ద, అమ్మగారిపల్లి, బట్టీల గుంపు, తూర్రంవారిగూడెం గ్రామ పంచాయతీల్లో గ్రామస్ సభలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ గ్రామాలలో నిర్వహించే ప్రజాపాలన గ్రామ సభలను ఎంపీపీ ముత్తినేని సుజాత సందర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ శరీఫుద్దీన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవ రెడ్డి, మట్టా వీరభద్రారెడ్డి, మండల యువజన నాయకులు సంతపురి సతీష్ కుమార్, ఎంహెచ్‌డి మండల అధ్యక్షుడు చుంచు ప్రవీణ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం 29 డిసెంబర్ 2023

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది

### -ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్



వైరాసూర్యమేజర్ న్యూస్ః-
ఖమ్మం జిల్లా వైరా మండలం కోస్టాల గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీ పథకాల దరఖాస్తుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆనాడు శ్రీమతి సోనియా గాంధీ దయవల్ల కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారని పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను వంద రోజులలో పూర్తి చేస్తామని తెలిపారు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో దరఖాస్తులు స్వీకరించి పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ కస్తాల సత్యనారాయణ ఏసిపి రహమాన్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందాలి

### -మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ అందాలని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని సిద్ధారం గ్రామంలో జరిగిన పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సండ్రకు పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సండ్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధారం గ్రామ సర్పంచ్ ఉదయలక్ష్మి జానకిరామ్ , బి ఆర్ ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ ,మోరంపూడి ప్రభాకర్, సాదు జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ సీపీఐ,ఏఐటీయూసీ సంబరాలు




ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:)
సింగరేణి కార్మికుల గుర్తింపు సంఘ ఎన్నికల్లో గుర్తింపు సంఘం గా ఏఐటీయూసీ ఎన్నికైన సందర్భంగా ఏన్కూర్ లో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మంకెన కృష్ణ మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ,కార్మికులకు రక్షణ ఉన్న ఏఐటీయూసీ ని గెలిపించిన సింగరేణి కార్మికులకు అభినందనలు తెలియజేశారు.

కార్మికుల నమ్మకాన్ని ఏఐటీయూసీ నిలుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం,నాయకులు నర్సింహారావు, కోటచారి,పాపారావు పాల్గొన్నారు.

## పీడిత,తాడిత,పేదల పార్టీ కాంగ్రెస్

- ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం
- ఐ.ఎన్.టీ.యూ.సీ గెలుపుకు కృషి చేసిన సింగరేణి కార్మికులకు అభినందనలు
- పార్టీ జండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపిన డా.మట్టా





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
పీడిత,తాడిత ,పేదల పార్టీ కాంగ్రెస్ అని,ప్రతి ఒక్కరి అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు శాసనసభ్యురాలు డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్. గురువారం పట్టణం లోని వెంకటేశ్వర టాకీస్ రోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఎం.ఎల్.ఏ రాగమయి. అనంతరం ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 28.1885లో కాంగ్రెస్ పార్టీని మాజీ సైనిక ఉద్యోగి స్థాపించారని, నేటికీ 138 ఏండ్లు పూర్తయ్యాయని, అధికారంలో ఉన్న ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా,తాడిత , పీడిత అణగారిన వర్గాల పక్షాన పోరాడిన పార్టీ , అంచలంచెలుగా విస్తరించిందన్నారు. 138వ అవతరణ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలుతో , ప్రజల్లోకి మరింత బలంగా చొచ్చుకుపోతుందన్నారు.సింగరేణి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సంఘం ఐ.ఎన్. టి.యూ.సి గెలుపొందడంతో యూనియన్ నాయకులను ఆమె అభినందించి, గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తోట సుజలరాణి, కౌన్సిలర్లు దూదిపాళ్ళ రాంబాబు, మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, మండల అధ్యక్షులు శివ వేణు, పింగళి సామేలు, పుచ్చకాయల సోమిరెడ్డి, గూడూరు మాధవరెడ్డి, కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, ఐ ఎన్ టి సి యు నాయకులు నరుకుళ్ళ అప్పారావు,వినుకొండ కృష్ణ,చల్లగుండ్ల కిట్టు, దనుంజయ్,మాదురి ప్రసాద్ నాయకులు కమల్ పాషా, పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు పథకాలు

- -ప్రజా పాలన నిరంతర ప్రక్రియ
- కులం, మతం , పార్టీ చూడం

### -ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్




సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీ పథకాలు అందుతాయని తెలిపారు శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ విజయకుమార్. కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న 6 పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా గురువారం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలలో ఎం.ఎల్.ఏ డాక్టర్ మట్టా రాగమయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడిన కొద్ది సమయంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులు సేకరించి, అర్హులైన వారికి ఆరు పథకాలు అందజేస్తామన్నారు. ప్రజా పాలన నిరంతర ప్రక్రయని , ప్రతి నాలుగు నెలలకు ఓసారి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, కులం మతం చూడమని, ఏ పార్టీ అనేది అసలు పట్టించుకోమని, బెదిరింపులు లాంటివి,ఉండవని, అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. మేము పాలకలం కాదని,మీ సేవకులమన్నారు. ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వలేకపోయిన వారు, మరో నాలుగు నెలలు జరిగే కార్యక్రమంలో ఇవ్వచ్చన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1,2,5,6. వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, వార్డు కౌన్సిలర్లు, గ్రాండ్ మౌలాలి, మారుతి బాబురావు, నరుకుళ్ళ మమత శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ పాషా, మహేష్, అజయ్ గణేష్ ,రాకేష్ , దిలీప్, ప్రజలు హాజరయ్యారు.

## ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించిన అధికారులు


### -అభయహస్తంను అర్హులందరు సద్వినియోగం చేసుకోండి-ఎంపీపీ




కల్లూరు డిసెంబర్28(సూర్య న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం లో భాగంగా మండల పరిధిలో వి యన్ తండా గ్రామపంచాయతీ నందు గ్రామసభ దరఖాస్తుల సేకరణ కార్యక్రమం సర్పంచ్ రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులకు అందాలనే ఉద్దేశంతో ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలను అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకొని సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పిటిసి కట్టా అజయ్ బాబు,, ఎంపీడీవో రవికుమార్, స్పెషలాఫీసర్, పంచాయతీ కార్యదర్శి జినుగు ముత్తారావు,ఈ జి ఐస్ జె ఈ,ఆర్ ఐ,విద్యుత్ ఏ ఈ,ఎంపీటీసీ,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు తరితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి తుమ్మల యుగంధర్

**-విషసర్పాలు,దోమలతో బాధపడుతున్న ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిన తుమ్మల తనయుడు**




**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

పట్టణంలోని 30 డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డు గొల్లపాడు ఛానల్ ప్రాంతంలో పేద ప్రజలు అధికంగా నివసించే జనావాసాల నడుమ అడవిని తలపించే విధంగా అనేక రకాల చెట్లు మొలవడం తో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎన్నో రకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయి పచ్చగా ఏపుగా పెరిగిన చెట్లలో నుండి విష సర్పాలు పురుగులు రావడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. వాటితోపాటు చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,తుమ్మల దృష్టికి తీసుకొచ్చారు. తుమ్మల నాగేశ్వరరావు తన యుడు తుమ్మల యుగంధర్ 30 డివిజన్ ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంగా స్థానికులు ఆ ప్రాంతానికి తీసుకువెళ్లి చూపించగా తక్షణమే స్పందించి. ఖమ్మం కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు. దాంతో జెసిబిలను పెట్టి ఆ ప్రాంతంలో పచ్చగా పెరిగిన చెట్లను తోపాటు చెత్తను తొలగించి శుభ్రపరిచినారు. దాంతో స్థానికులు గత మూడు నాలుగు ఏళ్లుగా ఎన్నోసార్లు గత అధికార పార్టీ నాయకులకు అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని మేము పిలవగానే వచ్చి మా సమస్యలను తెలుసుకుని అప్పటికప్పుడే సమస్యను పరిష్కరించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ కి కృతజ్ఞతలు డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# ఉత్తమ విద్యారత్నం పురస్కారాన్ని అందుకున్న పంజాల ఐలయ్య



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్య కు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యారత్నం జాతీయ పురస్కారాన్ని అందజేశారు. గురువారం హైదరాబాద్ త్యాగరాజ గానసభలో జరిగిన జాతీయ సాహితీ కళా సేవా ప్రతిభా పురస్కారాలు 2023 ప్రదానోత్సవం జరిగింది.ముఖ్య అతిథులు సినీ నటుడు, నిర్మాత డాక్టర్ వి .గౌతమ్ రాజు, సినీ నటుడు పసునూరి శ్రీనివాసులు డైరెక్టర్ మిస్సి మినిస్ట్రీ డాక్టర్ టైటాస్ గొర్లె , ఇందిరా చేతుల మీదుగా ఐలయ్య జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈమెకు అవార్డుతో పాటుగా మెమొంటో ప్రశంస పత్రం తో ఘనంగా సత్కరించారు.

# ప్రతి ఇంటికి ప్రజాపాలన ధరకాస్తు పంపిణీ కార్యక్రమం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి**

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (28)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల పథకాల దరఖాస్తులను ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికార సిబ్బంది పంపిణీ చేయనున్నట్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందారావు అన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గురువారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరుగ్యారంటీల ను ధరఖాస్తు చేసుకోవాలని. ఆయన సూచించారు. ఈ దరఖాస్తుల కొరకు మీ సేవలు వద్దకు కంప్యూటర్లు సెంటర్ల వద్దకు వెళ్లవద్దని గ్రామ సభల వద్ద అధికారులే దరఖాస్తులను పూర్తి చేస్తారన్నారు. ఈ ఆరుగారంటీల పథకానికి ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దళారులను ఎవరిని నమ్మవద్దని, మేనిఫెస్టోలో పెట్టిన ఆరుగ్యారంటీలను ప్రతి ఒక్కరికి అందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చూసిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, అన్నం రాజు, దామల రాజు, పాపబత్తిని నగేష్, బైర్ల కాంతారావు, మచ్చా వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, ఎస్కే ఉస్మాన్ బొప్పన శ్రీ నాథ్, ఉబ్బన గోపాలస్వామి, పెద్దబోయిన శ్రీను, లక్కినేని రమేష్, అంకిరెడ్డి సత్యన్నారాయణ రెడ్డి, జిల్లెళ్ళ కృష్ణారెడ్డి, నల్లగట్ల కిషోర్ బాబు ,ఎస్కే బాజీ, భూక్యా శివకుమార్ నాయక్, పొన్నూరు వెంకటేశ్వరరావు, తండు రాములు ,పసుపులేటి శ్రీనివాస్ ,బొప్పన శ్రీనాథ్ ,అజ్మీర్ లక్ష్మణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**- ఏన్కూరు ప్రధాన సెంటర్లో జెండాను ఆవిష్కరించిన నాయకులు**



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:)**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన సెంటర్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర జెండాను ఆవిష్కరించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణ ప్రసాద్, రైతుబంధు కన్వీనర్ మేడ ధర్మారావు, భూక్య సక్రు నాయక్, గిద్దగిరి సత్యనారాయణ, పాశ%శీ% వెంకటేశ్వరరావు, చందమామ నరసింహారావు ఉప్పెర్ల ఆనంద్ ప్రసాద్, చిన్న స్వామి, ఈపూరి సైదులు, కూరాకుల రమేష్,నన్నే ఖాన్, కనిశెట్టి వెంకన్న, సాయి, పతంగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (28) :**

కాంగ్రెస్ పార్టీ ఏర్పడి గత 138 సంవత్సరాలు పూర్తి చేసుకుని గురువారం కల్లూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న, అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏవో హ్యూమ్ ఈ కాంగ్రెస్ పార్టీ నీ స్థాపించారని, ఇప్పటికీ 138 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా కల్లూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు . ఈ సభను ఉద్దేశించి ఆయన మీడియాతో మాట్లాడుతూ, అప్పటి మాజీ దేశ ప్రధాన మంత్రులు స్వర్గీయ ఇందిరాగాంధీ, స్వర్గీయ రాజీవ్ గాంధీ ,లు వీరు ఇరువురు దేశానికి ఎన్నో సేవలు అందించారని, ఈ సందర్భంగా డాక్టర్ మట్టా కొనియాడారు. రాబోవు కాలంలో జరిగేటటువంటి స్థానిక ఎన్నికలలో అందరూ సమర్థవంతంగా పనిచేస్తూ, ఎటువంటి భేదాభిప్రాయాలు మీలో లేకుండా అందరితో సమిష్టిగా కలుసుకొని పోవాలని, డాక్టర్ మట్టా అన్నారు . కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు బారీ కేకును కట్ చేసి అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రావు ,కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర చౌదరి, ఏనుగు సత్యంబాబు, దామల రాజు, పాపబత్తిని నగేష్, బైర్ల కాంతారావు,ఉబ్బన గోపాలస్వామి, యాకోబు అలీ ,పెద్ద బోయిన శ్రీను , లక్కినేని రమేష్ ,నల్లగట్ల కిషోర్ బాబు, ఎస్కే బాజీ, తురాబలి ,పరిమి భరత్, భూక్యా శివ, పొన్నూరు వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లెల్ల కృష్ణారెడ్డి ,తండు రాములు, పసుపులేటి శ్రీనివాసరావు, బొప్పన శ్రీనాథ్ ,అజ్మీర లక్ష్మణ్, ఎస్ కే ఉస్మాన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ సభలకు పోటెత్తిన దరఖాస్తుదారులు




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభ లకు విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తు దారు లతో గ్రామ సభలు కిటకిటలా డాయి. నేలకొం డపల్లి మండలం లోని కోనాయిగూడెం, ఆరెగూడెం, సదాశివాపురం, ఆచార్లగూడెం, తిరుమలాపురం తండా గ్రామాలలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. కోనాయిగూడెం లో దరఖాస్తుదారులతో సందడిగా మారింది. సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్లమూడి నర్సయ్య. గ్రామదీపిక కొమ్మినేని పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.ప్రతీ సభలో మూడు కౌంటర్లు ను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలు క్యూలో నిలబడ్డారు. మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ గ్రామ సభలను పర్యవేక్షించారు.

# బాబోయ్ మిర్చి దొంగలు ఆరబోసిన మిర్చి రాత్రికి రాత్రే మాయం

-కన్నీరు మున్నీరవుతున్న రైతు

-రైతులు జర జాగ్రత్త

-మిర్చి దొంగలు రాత్రికి రాత్రే లక్షల్లో పంట అపహరణ

-రైతు కష్టాన్ని దోచుకున్న గుర్తుతెలియని దొంగలు



రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్

డిసెంబర్ 28 రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామాలలో వరస దొంగతనాలు ఈ మధ్యకాలంలో అక్రమ అవినీతి అసంఘిక పనుల ద్వారా డబ్బులను సంపాదించే వారి సంఖ్య బాగా పెరిగిపోయింది రఘునాథపాలెం మండలంలోని మిర్చి దొంగలు మితిమీరిపోతున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రాత్రికి రాత్రే మాయం చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్నారు కల్లాల్లో ఆరబోసిన పంటను అర్ధరాత్రి దాటిన తర్వాత పొలాల్లోకి దిగి వాహనాలను లోడ్ చేసుకుంటున్నారు కష్టపడి పండించిన పంటను రాత్రికి రాత్రే మాయం చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్నారు కల్లాల్లో ఆరబోసిన పంటను అర్ధరాత్రి దాటిన తర్వాత పొలాల్లోకి దిగి వాహనాలను లోడ్ చేసుకుంటున్నారు చీడపీడలకే సగం పంట నాశనమవగా మిగిలిన సగం ఈ రకంగా దొంగల పాలవుతోందని మిర్చి రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రఘునాథపాలెం మండలం పరిధిలోని పాపటపల్లి గ్రామంలో బుధవారంవారం రాత్రి కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంటను దొంగలు అపహరించారు మూడు క్వింటాళ్లు అంటే సుమారు రూ.90 వేలు విలువజేసే మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు రైతులు వాపోతున్నారు. వివరాల్లోకి వెలితే పాపటపల్లి గ్రామానికి చెందిన రైతు పిట్టల కొండయ్య నాలుగు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకున్నాడు అందులో మిరప పంటను సాగు చేస్తున్నాడు ఆ పంట సాగుకు ఐదు లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు గ్రామానికి ఉత్తరం వైపు ఉన్న పొలాల్లో రైతులు మిర్చిని ఆరబెట్టుకున్నారు కొండయ్య రైతు బుధవారం రాత్రి 11 గంటల వరకు కల్లాల్లోనే ఉన్నారు ఆ తర్వాత ఇళ్లకు వెళ్లి గురువారం వచ్చి చూడగా మిర్చి మాయమైనట్లు గుర్తించారు గ్రామ పెద్దలకు పోలీసు వారికి తెలియజేసినట్టు తెలిపారు పండిన పంటను దొంగలు చోరీ చేయడంతో రైతు తీవ్ర వేదనకి గురయ్యాడు.

# బ్రహ్మలకుంటలో ఫ్లెక్సీల రగడ

- ఫ్లెక్సీ ఏర్పాటు పై అభ్యంతరం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పెనుబల్లి మండలంలో ఫ్లెక్సీ ఏర్పాటుపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద ఆదేశాలతో పెనుబల్లి మండలంలో ఆరు గ్యారెంటీల అమలకు దరఖాస్తుల స్వీకరణ షురూ చేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల వివాదం చోటు చేసుకుంది. జాయింట్ కలెక్టర్ సూచనలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ తో పాటు మరో ఫ్లెక్సీ కౌంటర్ల వద్ద కనిపించడంతో వివాదం మొదలైంది. రెండవ ఫ్లెక్సీలో అధికార పార్టీ నాయకులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నేతలు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, లోక్సభ సభ్యులు నామా నాగేశ్వరరావు ఫోటోలు ఫ్లెక్సీలు లో ఉండడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఒక పెనుబల్లి మండలంలోని రెండవ ఫ్లెక్సీ కనిపించడంతో స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసి ఆందోళన చేయడంతో అధికారులు ఫ్లెక్సీని తొలగించారు.

# గ్రామ సభలలో సౌకర్యాలు కల్పించండి

-ప్రతీ ధరఖాస్తు కు రశీదు అందించండి

-గ్రామ సభకు ముందు రోజే ఇంటికి వెళ్లి ధరఖాస్తులు ఇవ్వాలి

-ప్రజాపాలన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రజా పాలన గ్రామ సభలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా....తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ ఆదేశించారు. మండలం లోని ఆరెగూడెం లో ప్రజాపాలన గ్రామ సభ ను గురువారం సందర్శించారు. దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి దేనికి దరఖాస్తు చేసుకున్నారా అని అడిగారు...ఏ పథకాలకు దరఖాస్తు చేశారు... అన్నింటికి కూడ ఒకే దరఖాస్తు సరిపోతుందని చెప్పారు. ధరఖాస్తు ఫారాలు ఇంటికి వచ్చి ఇచ్చారా అని ప్రశ్నించారు. అనంతరం టీమ్ లీడర్ల ను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.పలు సూచనలు,సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆయనఆయన మాట్లాడుతూ గ్రామ సభలకు ముందుగానే దరఖాస్తులను ప్రతి ఇంటికి వెళ్లి అందించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు దరఖాస్తులు ఇవ్వగానే రసీదులు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు ఇచ్చే సమయంలో ఆదాయం కులం సర్టిఫికెట్లు అవసరం లేదని అన్నారు.ఆధార్ రేషన్ కార్డు జిరాక్సు అందిస్తే సరిపోతుందని అన్నారు.ఆయన వెంట సి పి విష్ణు వారియర్, జడ్పీ సీఈఓ అప్పారావు, ఏసిపి బస్వా రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్, తాసిల్దార్ జి అనురాధ బాయి, గ్రామ సర్పంచ్ దోనకొండ రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు. కోనాయిగూడెంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ పెంటముల పుల్లమ్మ ఉప సర్పంచ్ నరసయ్య గ్రామ పెద్దలు బిందె ముత్తయ్య,మాధవి పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు జై కిసాన్ జై భారత్ అవగాహన కార్యక్రమం








ఖమ్మం సూర్య మేజర్ న్యూస్..

ఖమ్మం పట్టణంలోని శ్రీ చైతన్య మామిళ్ళగూడెం పాఠశాల యందు జై కిసాన్ జై భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వరి పంటలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు నారపోగు ఏసోబు మరియు ఆకుల సత్యనారాయణ పిల్లలతో పంటలను ఏ విధంగా పండిస్తారు ,మొక్కలు నాటిన దగ్గర నుంచి పంట నూర్పిడి చేసేంతవరకు ఉన్న దశలను వివరించారు. పిల్లలు రైతుల వేషధారణతో పంట పొలాల్లోకి దిగి వాటిని పరిశీలించారు. వరి గింజల నుండి బియ్యం తీసేంతవరకు ఉన్న దశలను వివరించి పిల్లల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉపాధ్యాయులు మరియు పిల్లలు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, డీన్ రామ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రారంభమైన ప్రజా పాలన

- ప్రతి 100 మందికి చొప్పున ఒక కౌంటర్ ఏర్పాటు




ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం గ్రామాల్లో ప్రారంభమైంది. 25 గ్రామపంచాయతీలకు గాను 12 పంచాయతీలకు తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, మరో 13 పంచాయతీలకు ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ టీం అధికారులుగా వ్యవహరిస్తున్నారు.

తొలిరోజు ఎర్రబోడు తండా,కోదండరాంపురంతండా, మేడేపల్లి,గంగుల నాచారం గ్రామాల్లో ప్రజాపాలన, అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ జరిగింది. ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మహిళలు, పురుషులు, దివ్యాంగులు వేరు వేరు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ప్రతి 100మంది దరఖాస్తుదారులకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపిడిఓ లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

